క్లుప్తంగా

కాకినాడలో సీఎంను కలిసిన చిక్కాల



కాకినాడ వచ్చిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. -పాయకరావుపేట

వలంటీర్‌కి ఘన సత్కారం

మునగపాక : అంకితభావంతో పనిచేసే వలంటీర్లకు తగిన గుర్తింపు ఉంటుందని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వలంటీర్లు వారధిగా పనిచేయాలన్నారు. వాడ్రాపల్లి సచివాలయం పరిధిలో సేవలందిస్తున్న వలంటీర్ బి.జగదీశ్వరిని బుధవారం క్లస్టర్ పరిధిలోని ప్రజలంతా ఘనంగా సత్కరించారు.

మండల పాస్టర్స్ నూతన కార్యవర్గం



మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

మునగపాక : మునగపాక మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం బుధవారం ఎంపికైంది. పాస్టర్ కిరణ్ అధ్యక్షునిగా, కార్యదర్శిగా కె.జాన్‌బాబు, కోశాధికారిగా డేవిడ్, ఉపాధ్యక్షునిగా డేవిడ్‌రాజు, సహాయ కార్యదర్శిగా పాల్, సహాయ కోశాధికారిగా జాన్‌పాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ పాస్టర్స్ అసోసియేషన్‌ను బలోపేతం చేయడంతో పాటు సభ్యుల సహకారం తీసుకొని అందరికీ మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఉత్సాహంగా ఖోఖో పోటీలు



ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

మునగపాక : క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం పెరుగుతుందని జెడ్పీటీసీ సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల ఊరేగింపు



రామ స్పర్శిత అక్షింతలను కలశాల మధ్య తీసుకొస్తున్న దృశ్యం

అచ్యుతాపురం : నునపర్తి గ్రామంలో అయోధ్య రాముని స్పర్శిత అక్షింతలను ఊరేగించారు. నునపర్తి రామాలయం నుంచి హనుమాన్ జెండాలతో,కలసాలతో అక్షింతలను ఊరేగించారు. ఈ అక్షింతలను ఈ నెల 22న తలపై వేసుకొని అయోధ్య రాముని విగ్రహ ప్రతిష్ఠను ఎల్ఈడీలలో వీక్షించాలని గ్రామ ధర్మ రక్షా సమితి సభ్యులు తెలిపారు. అదే రోజు ప్రతి ఇంటి వద్ద ఐదు దీపాలను వెలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో సర్పంచ్ చుక్కా అనురాధ, ఉప సర్పంచ్ పైడిరాజు పాల్గొన్నారు.

యర్రవరంలో..

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధి యర్రవరం గ్రామంలో అయోధ్య రాముని అంక్షింతలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. గ్రామ పురవీధుల్లో శ్రీ సీతారాముల ప్రతిమలతో పురప్రజలు భక్తి గీతాలు ఆలపిస్తూ ఇంటింటికి వెళ్లి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు పంపిణీ చేశారు.

రాష్ట్రంలో పింఛన్ల పండగ

- వృద్ధుల జీవితాల్లో వెలుగులు
- ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి
- ఎమ్మెల్యే రమణమూర్తిరాజు
- యలమంచిలిలో పెంచిన పింఛన్ల పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



ఎస్.రాయవరంలో నూతన పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, వైస్ ఎంపీపీ బొలిశెట్టి

యలమంచిలి : ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. వైఎస్సార్ పింఛను కానుక, పింఛన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా బుధవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయం వద్ద పట్టణం, మండలంలో 10,174 మంది పెన్షన్ లబ్ధిదారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముందే పండగ వాతావరణాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని, పింఛనుదారుల మోముల్లో వెలుగులు నింపారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఒకటో తేదీనే సామాజిక పింఛన్లు అందిస్తోందని, దీంతో వలంటీర్లపై చంద్రబాబు కక్ష పెంచుకుని వారిపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. వలంటీర్ల వల్ల ప్రభుత్వానికి వస్తున్న పేరును సహించలేకపోతున్నాడని అన్నారు. దేశ చరిత్రలోనే ఉత్తమ ముఖ్యమంత్రి అయిన జగన్‌మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో పింఛన్ల పెంపు ఒక పండగలా సాగుతుందని అన్నారు. పింఛన్ల పెంపుతో లబ్ధిదారులకు ప్రభుత్వం మరింత భరోసా కల్పించిందని అన్నారు. ప్రతి ఇంటిలో కుల మత భేదాలు, పార్టీల తారతమ్యాలు చూడకుండా అందరికీ సంక్షేమం అందిస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో రోడ్లు, మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎంపీపీ బోదెపు గోవింద్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఒక పెద్ద కొడుకులా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పథకాల ద్వారా ఆదుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో యలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొర, కొక్కిరాపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మళ్ల కొండబాబు, యలమంచిలి రూరల్ పార్టీ అధ్యక్షుడు త్రినాథ్, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి భర్త సేనాపతి రాము, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, ఒగిబోయిన చిరంజీవి, కొండబాబు, దాసరి కుమార్, మరిణేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి, షేక్ సయ్యాద్ బీబీ, రేగుపాలెం సర్పంచ్ మహాలక్ష్మి, పులపర్తి సర్పంచ్ సుంకర కొండబాబు, తహసీల్దారు రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు, ఏపీఎం రాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొడిగుడ్డు రమణ పాల్గొన్నారు.



పింఛన్లు అందుకోవడానికి వచ్చిన వృద్ధులు

ఇచ్చిన ప్రతి హామీ సీఎం జగన్ నెరవేర్చారు

ఎస్.రాయవరం : చెప్పిన ప్రతి హామీ నెరవేర్చుకుంటూ వచ్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కొనియాడారు. ఎస్.రాయవరం సచివాలయంలో మండలంలో విడుదలైన నూతన పింఛన్ల నగదు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఏమాత్రం వెనక్కు తగ్గకుండా పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మహేష్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, మరో వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, సర్పంచ్‌లు అప్పారావు, సత్యం, పాపారావు, గణేష్, ఎంపీటీసీలు సూరిబాబు, శానాపతి రాము, బైపా శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదిమూర్తి, శ్రీపతిరాజు, సందీప్, మాజీ జెడ్పీటీసీ నీలేంద్రరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగరాజు, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షుడు గురునాథరావు పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో ఎంతో ఆసరా

వృద్ధాప్యంలో జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న రూ.3 వేలు ఆర్థికంగా మాకు భరోసా ఇచ్చింది. గత ప్రభుత్వంలో పింఛను డబ్బులు సక్రమంగా అందేవి కావు. పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఇప్పుడు వలంటీర్లు ఒకటో తేదీనే ఇంటికి తెచ్చి ఇస్తున్నారు. పింఛను డబ్బులు నా ఆరోగ్య సమస్యలకు మందుల కోసం ఉపయోగపడుతున్నాయి.

–మళ్ల వరలక్ష్మి, యలమంచిలి పట్టణం, పాత వీధి

3 వేలకు పింఛను పెంచడం ఆనందంగా ఉంది

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రూ.3 వేలకు పింఛను పెంచడం ద్వారా మాలాంటి మహిళలకు ఆర్థికంగా భరోసా కలుగుతుంది. ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటికి తెచ్చి ఇస్తున్నారు. కుటుంబ ఖర్చులకు రూ.3వేలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఎంతో ఆనందంగా ఉంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

–బళ్లా సత్యవతి, ఏటికొప్పాక

ఆదుకుంటున్నారు..



సీఎం జగన్‌మోహన్ రెడ్డి పింఛనును రూ. 2,750 నుండి రూ.3 వేలుకు పెంచడం ద్వారా మా లాంటి వృద్ధులకు ఆర్థికంగా ఎంతో ఆదుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటికి వలంటీర్లు డబ్బులు తెచ్చి ఇస్తున్నారు.

–సేనాపతి శేషు, ఏటికొప్పాక గ్రామం

ముందుగానే పండగ వచ్చింది



రెండు నెలల క్రితం నాకు పింఛనుకు దరఖాస్తు చేసుకున్నాను. నాకు ఈ రోజు రూ. 3 వేలు పింఛను ఇచ్చారు. కూలి చేసుకుని జీవించే నాకు ఈ నగదు అండగా నిలుస్తుంది. పింఛను కోసం ఎవరి వద్దకు వెళ్లకుండా మా వలంటీర్ కాగితాలు తీసుకుని దరఖాస్తు చేసింది. పండగ ముందు నాకు పింఛన్ వచ్చింది. సంతోషంగా పండగ చేసుకుంటాను.

–యర్రంశెట్టి సుబ్బలక్ష్మి, నీలాద్రిపురం

స్కిల్ టీచర్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఎమ్మెల్యే రమణమూర్తిరాజు చేతుల మీదుగా నగదును అందజేస్తున్న దృశ్యం

రాంబిల్లి : పంచదార్లలో పాఠశాలలో స్కిల్ టీచర్‌గా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన గెడ్డం కోటేశ్వరి కుటుంబ సభ్యులకు మండల ఉపాధ్యాయులు రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ నగదును బుధవారం ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) చేతుల మీదుగా కోటేశ్వరి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్.వి. సూర్యనారాయణ, ఎంఈవో ఎం.సూర్యారావు, ఎంఈవో 2 వంటాకు సూర్యనారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు కె.శ్రీనివాసరావు, కిరణ్, అప్పాజీ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షునిగా జానకీరామ్



ద్వారం జానకీరామ్

మునగపాక : వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షునిగా ఒంపోలు గ్రామానికి చెందిన ద్వారం జానకీరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతం కోసం జానకీరామ్ ఎంతో కృషి చేస్తున్నారు. మండల కమిటీలో ఉపాధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించడం పట్ల ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, ఎంపీ డాక్టర్ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలకు కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచ్‌కు పరామర్శ

రాంబిల్లి: రజాల సర్పంచ్ పొన్నాడ వరలక్ష్మిని బుధవారం ఎమ్మెల్యేకన్నబాబు పరామర్శించారు. సర్పంచ్ భర్త శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే సర్పంచ్‌ను పరామర్శించి ధైర్యంగా వుండాలని సూచించారు. ఆయన వెంట సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంబాల జోగులు

పాయకరావుపేట : రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శ్రీరాంపురం గ్రామంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కంబాల జోగులు మాట్లాడుతూ రాష్ట్రంలో అందరి సంక్షేమమే ధ్యేయంగా వృద్ధులకు పింఛన్లు మంజూరు, విద్యార్థులకు విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, విద్యార్థులకు పౌష్టికాహారం, నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి, రైతు భరోసా, కాపునేస్తం, ఆరోగ్య సురక్ష వంటి ఎంతో బృహత్తరమైన పథకాలు ప్రవేశ పెడుతున్నారన్నారు. అందరు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యం అందిస్తున్నారన్నారు. 105 రకాల మందులు రోగులకు పంపిణీ చేస్తున్నారన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా 3255 రోగాలకు వైద్య సేవలు అందిస్తూ, రూ.25 లక్షలకు పథకం పెంచడం జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోట్లాది రూపాయలు విడుదల చేస్తున్నారన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా కూడా మరలా జగన్ మోహన్ రెడ్డినే మనందరం గెలిపించుకోవాలన్నారు. అనంతరం పెరిగిన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్‌ఖన్నా, ఎంపీడీవో ఎ.సాంబశివరావు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలన



పంచదార్లలో విద్యార్థులకు ట్యాబులు అందిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి: సంక్షేమం, అభివృద్ధి జగనన్న లక్ష్యమని, ఇదే లక్ష్యంతో పనిచేసి సుపరిపాలన అందించారని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. పంచదార్లలో బుధవారం ఆయన విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. అనంతరంలబ్ధిదారులకు రూ. 3వేల పెన్షన్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ విద్యార్థులకు దీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను జగనన్న తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ.3వేలు పెన్షన్ ఇచ్చి హామీని అమలు చేశారన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, వైస్ ఎంపీపీ నర్సింగరావు, మండల సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, ఎంపీడీవో కొండలరావు, ఎంఈవోలు సూర్యారావు, సూర్యనారాయణ, ఏపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్‌వీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు తాగునీరు

- ఎంపీపీ బోదెపు గోవింద్
- పోతిరెడ్డిపాలెంలో రూ.9 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



పాటిపల్లిలో రక్షిత మంచినీటి పథకం పనులను తిలకిస్తున్న నాయకులు



పోతిరెడ్డిపాలెంలో జల్ జీవన్ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ గోవింద్, నాయకులు

యలమంచిలి : రాష్ట్ర ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాల్లో రక్షిత మంచి నీటి సదుపాయాన్ని కల్పిస్తుందని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.9 లక్షలతో ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు పనులను ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా అధిక నిధులు వెచ్చించి ప్రజలకు రక్షిత మంచి నీటి వ్యవస్థను కలిప్తున్నామని అన్నారు. రాష్ట్రం అంతటా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు, స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో విఫలమైందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని అన్నారు. రూరల్ పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, శ్రీను, మర్రిరాజు, కాళ్ల సీతారామ్, సత్తిబాబు, గణేష్ పాల్గొన్నారు.

పాటిపల్లిలో...

మునగపాక : జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని పాటిపల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి భర్త త్రిమూర్తులు తెలిపారు. పాటిపల్లి పంచాయతీ గొల్లపేటలో రక్షిత మంచినీటి పథకం నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఉమామహేష్, వార్డు సభ్యుడు ఆడారి రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్ని ఇబ్బందులెదురైనా పథకాల అమలు



నక్కపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వీసం తదితరులు

నక్కపల్లి: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వృద్ధులకు రూ. మూడు వేల చొప్పున పింఛను చెల్లిస్తానని జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నక్కపల్లి మండలంలో కొత్తగా మంజూరయిన పింఛన్లను, రూ.3వేల చొప్పున పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎన్ని ఇబ్బందులెదురైనా అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూడడమే జగనన్న లక్ష్యమన్నారు. మాది చేతల ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో అధికారం చేపట్టడం కోసం చంద్రబాబు అండ్ కంపెనీ ఎన్నో అమలు చేయని వాగ్దానాలు ఇస్తున్నారన్నారు, వారిని నమ్మి ఓట్లేస్తే ఈ పథకాలన్ని రద్దు చేస్తారన్నారు. మళ్లీ జన్మభూమి కమిటీల చుట్టూ పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందేనన్నారు. జగనన్న పాలనలో ప్రజల కష్టాలన్నీ తీరాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, ఈశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌లు పాపారావు, మణిరాజు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో సీతారామరాజు, ఈవోఆర్‌డీ సత్యనారాయణ, సర్పంచ్‌లు భార్గవ్, సురేష్, రత్నకుమారి, ఎంపీటీసీలు గోవిందు, తిరుపతిరావు, బుజ్జి ఉన్నారు.

చిరుధాన్యాలకు ప్రాధాన్యమివ్వాలి



సోమలింగపాలెం ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబు

యలమంచిలి : ప్రజలందరూ ఆహారపు అలవాట్లలో చిరుధాన్యాలకు ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు (కన్నబాబు)అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష మలి విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం యలమంచిలి మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం గ్రామంలో జరిగిన సురక్ష శిబిరాన్ని సందర్శించారు. శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రస్తుత కాలంలో ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు సేంద్రియ ఎరువులు వాడే పంటలు కూరగాయలు, పండ్లను ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మారుతున్న వాతావరణం దృష్ట్యా ఎప్పటికప్పుడు వైద్య తనిఖీలు చేయించుకుని వైద్యుల సలహాలు పాటించి క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. సోమలింగపాలెం గ్రామంలో అర్బన్ క్లినిక్ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రయ్యదొర, వార్డు కౌన్సిలర్ కర్రి లక్ష్మి, కొక్కిరాపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కొండబాబు, మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు యలమంచిలి వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు గోవింద అయ్యలునాయుడు, సచివాలయ శానిటరి అసిస్టెంట్ రేఖా రమణ, వైద్యులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కస్తూర్బా పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు



పేటబయ్యవరం పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పాములవాకలో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోటవురట్ల: ఉపాధ్యాయ వృత్తికి కీర్తిని ఆపాదించిన మహిళా మూర్తి సావిత్రి బాయి పూలే అని ప్రధానోపాధ్యాయుడు కె.వి.లక్ష్మీనారాయణ అన్నారు. పాములవాక జెడ్పీ హైస్కూల్లో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయినిగా ఉత్తమ సేవలు అందించిన ఆదర్శ మూర్తి అన్నారు. కార్యక్రమంలో పీడీ అచ్యుతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: అచ్యుతాపురం కస్తూర్బా గాంధీ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలేకు బుధవారం నివాళులు అర్పించారు. యూటీఎఫ్ నేతలు మద్దెల నానాజీ, సుభాషిణీ దేవిలు సావిత్రి బాయి జీవిత చరిత్రను వివరించారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వెంకట అప్పారావు, మహిమారావు, మాత సూర్యలక్ష్మి, మురళీకృష్ణ, అరుణ పాల్గొన్నారు. అలాగే అచ్యుతాపురం ఎలిమెంటరీ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆడారి అనంతరావు,అప్పారావు పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలో పేటబయ్యవరం ఎంపీయూపీ పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలే జయంతి పురస్కరించుకుని పాఠశాలలో ఆమె చిత్రపటానికి విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు బొడ్డేడ సత్యనారాయణ విద్యార్థులకు సావిత్రిబాయి జీవిత చరిత్ర వివరించారు. సావిత్రిబాయి సమాజ శ్రేయస్సుకు, ఎంతో సేవలందించారని , బాల్యవివాహాల నిర్మూలనకు, మహిళా విద్యకు కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు బి.ధనలక్ష్మి, కృష్ణవేణిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు పీలా రవీంద్ర, కె.వీరభద్రరావు, ఎస్.శ్రీనుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.